


# రైల్లో గలాటా

"హరహరమహదేవ్"

కటకం పోబోతున్న ధూమశకటం కిట కిట లాడుతోంది రైల్లో క్రిక్కిరిసి వున్నారు ప్రయాణీకులు నేనుకూడా ఖర్మ వశాత్తు ఆ కంపార్టుమెంటులోనే వున్నాను అది నా అదృష్టమే అనండి లేక దురదృష్టమే అనండి చెప్పాలనుకోండి ఆరోజు ఈ సందర్భంలోనే కొంప మునిగి పోయినట్లు టికెట్ కలెక్టరు దయ చేశాడు, అసలే ఊపిరి సలపక చస్తూంటే!

నా చేతిలో 'ఆంధ్రపత్రిక' దినపత్రిక వుంది. కొన్నానని పేరేగాని ఆమెగారు చదవనిస్తేనా ! జట్టీకి తగులుకుంది ?

పత్రికాపఠనం ప్రారంభించాను నా ప్రక్క సీటులోనే ఒక పాకెట్ రుమాలుంది ఆ రుమాలుమీద ఎవరూ కూర్చోనూ లేదు ప్రక్కకి లాగిపారేయనూ లేదు

ఇంతలోనే ఒకామె గాభరాగా రైలెక్కింది సరిగ్గా మా కంపార్టుమెంటులోనే కాలు పెట్టింది లేడీస్ కంపార్టుమెంటు చూసుకోక! అదే కాని మగపురుగైతే ఖాళీ లేదని త్రోసి పారేద్దురు. కానీ ఈమె మృదుహస్తాలకి మసృణచరణాలకి ఏం ప్రమాదం సంభవిస్తుందో!—లోనికొచ్చి ఎక్కడైనా కూర్చుండికి ఖాళీ వుందేమోనని వెతక నారంభించింది వెతకడానికి కదలిక అనేది వుండాలిగా ! మరి ప్రజలంతా అడ్డగనున్నారు ? అయితే ఈమె స్త్రీ కాబట్టి ఖాళీ యిచ్చారు తిరగడానికి ! ఎక్కడా ఎసరన్నా సలం నహి ముడ్డి మోపడానికి 'ఆంధ్రపత్రిక' లో వార్తలు చదవ నారంభించాను

"కొరియా యుద్ధం విరమణ విషయంలో ఉభయ దేశాల సేనాధిపతులు చర్చలు జూలై 10 నుండి ప్రారంభిస్తారు " అని ఇంకా ఏమేమో చదవబోయాను

'ఏమండీ' అన్నమాట వినగానే చదువు ఆపేసి తల పైకెత్తక తీరలేదు ఆమె నాకెదురుగా నించుంది నన్ను ఎలిచినది ఈమెయేనా కాదా అని అనుమానం వేసి మళ్ళీ పేపరువైపు ముఖం త్రిప్పాను ఎంచేత నంటారా ? తీరా నేనుకూడా ఆమెని పలకరిస్తే 'షటప్ ఇడియట్' అని ఒక్కమాట జార్చేస్తే ఎంత సిగ్గో చూడండి! అందులోకీ ఆమె మంచి గ్లామర్ గర్ల్ లాగుంది పైకి

"రిడ్జివెని యుద్ధం ఆపమని ట్రూమన్ సందేశానికి రిడ్జివే ఆమోదం"

'ఏమండోయ్! మిమ్మల్నే!' అందామె. ఇప్పుడెవరు పిలిచారో గ్రహించాను

'ఆఁ! ఏమిటండీ? అన్నా మెల్లిగా–

'మరేంలేదు దయచేసి పాకెట్ రుమాలు తీస్తారా ?'

నాగుండె లారిపోయాయ్! ఎనకా ముందు చూస్తున్నాను!

'మిమ్మల్నేనండీ! ఒకసారి ఆ కర్చీఫ్ తీసి పెడతారా ?' అంది స్లోగా–

'క్షమించండి!' అని మాత్రం అనగల్గాను

'దీనికి క్షమించాల్సింది ఏముందిలెండి రుమాలు తీసేస్తే ఏ క్షమాపణలూ అవసరం లేదు! అంది అఘోరకంగా! ఆమె నన్ను గేలి చేస్తున్నట్లుంది

రుమాలుతీస్తే క్షమించక్కర్లేదట! తియ్యకపోతే తంతుంది కాబోలు! ఆడదైకూడా ఆ మాటలు చూడండి! మరి నాదగ్గర మాత్రం ఆ పప్పు ఉడకవ్! చదువుకునే స్టూడెంట్‌ని ఆమె అలాగంటే సిగ్గు కాదు ? అందులోకీ చదువుతున్నది ఇంటర్ సీనియర్ (మొన్ననే మార్చిలో డింకీ కొట్టాను లెండి) పెద్దవది లా కాయిలా కాయి స్కూలు ఫైనల్ క్లాసు కాదాయె! (ఇందులోకూడా దండయాత్ర ఓసారి చేశాను) ఆమె తంతానన్నట్లు, ఎంత ఇంద్రై పెద్దగా చెప్పింది? ఎన్ని గుండెలుండాలి ?

అసలు మొదట్నుంచీ మాకూ అనుభవం వుంది, మా కాలేజీగర్ల్స్ స్టూడెంట్సుని అల్లరిచేయడాలు అవీని మేము మా లేడీ స్టూడెంట్స్‌నే 'కేర్' చెయ్యం! ఎంతో కొయ్యలా ప్రవర్తిస్తాము అటువంటిది ఈవిడగారట! నన్నట! తంతుందట! కట కటా! ఎంత అసందర్భంబు? ఎంత అక్రమంబు? ఎంత అన్యాయంబు?

'వెరీ సారీ' అన్నాను కొంచెం మోటుగా—

'డోంట్ వర్రీ! పాకెట్ రుమాలు తీయమని కోరిక'

'తీస్తే ?'

'దానికి బదులింకో వ్యక్తి కూచోవొచ్చు చూడండి!

'కూచోవచ్చు కానీ' అని నసిగాను

'కానీకి అణాకి ఏముందిందులో? కొస్త రుమాలు జేబులో పెట్టండి! ఈ మాటల్లో కొంచెం కాఠిన్యం గోచరిస్తోంది

'అది జేబులో పెట్టలేను మరోలా అనుకోకండి! నేనన్న మాటల్లోకూడా కాఠిన్యత వున్నట్లు ఆమె గుర్తించి వుండాలి!

(19-వ పేజీ చూడండి)

యల పూవులతో గదిని పరిమళభరితంగా చేశాను ఇక నా విషయమంటారా? ఎంతటి పనికిరాని దుస్తులు వేసుకున్నా నేను చాలా ఆకర్షణీయంగానే వుంటాను మరి ఆనాటి నా సిల్కు దుస్తుల్లో నేను నవమన్మథుణ్ణే ఐపోయాను

ఎందుకో, ఏమో? ఆరున్నరయ్యేప్పటికి నా గుండె దడదడ కొట్టుకోసాగింది మాణిక్యం తప్పకుండా వస్తుంది ఆమెతో ఎలా మాట్లాడాలి? ఏం మాట్లాడాలి? ఆమె నన్ను పెండ్లిచేసుకోవడానికి ఒప్పుకోకపోతే ఎలా?

తలుపు మెల్లగా తెరచుకుంది కానీ కానీ లోపలికి వచ్చింది మాణిక్యం గాదు! ఒక ముప్పైఅయిదేండ్ల పురుషుడు!

ఆ ఆగంతకుడు గూడా ఏం సామాన్యంగా లేడు వేషంలో నన్ను మించిపోయి వున్నాడు అతడు కొంతసేపు గది నాలుగు మూలలా కలయజూచి 'బహుశా నేను పొరబాటు పడివుంటాను ఇది 12వ నంబరు గది కాదుగదా' అన్నాడు పొంగి పొరలివస్తున్న కోపాన్ని అణచుకోలేక నేను 'ఇది 12వ నంబరు గదే' అని అరిచాను

అతడు కొంచెం ఆలోచనతో 'అయితే మీరు ఈ గదిలో ఈనాడే ప్రవేశించారనుకుంటాను' అన్నాడు అతని అవకతవక ప్రశ్నలకు నాకు వళ్లు ఛరాలుమన్నది 'ఈ గదిలో నేను నాలుగు రోజులుగా వుంటున్నాను' అన్నాను కఠినంగా ఇక లాభం లేదనుకొన్నట్టు అతడు ద్వారంవైపు తిరిగి కొంచెం దూరంవెళ్ళి, మళ్ళీ నావైపు తిరిగాడు

అతడు చేతులు నలుపుకుంటూ 'అయ్యా! మరేమీ అనుకోకండీ! ఈ చుట్టుపక్కల గదుల్లో నాగభూషణం అనే అమ్మాయి వున్నదా? ఆమెతో నాకు కొంచెం పని ఉంది

'ఏమీ! నాగభూషణం ఆడదని ఏ వెధవ చెప్పాడు నీతో? నేనే నాగభూషణం' అన్నాను నేను అతణ్ణి ఉరిమిచూస్తూ

ఆ పురుషుడు జోబీలోనుంచి ఒక కాగితం తీసి నా ముందర వేసి 'ఐతే యిదేమి?' అన్నాడు అది నేను మాణిక్యానికి వ్రాసిన ఉత్తరం!

నా శరీరం ఒక్కసారి గడగడ వడకిపోయింది 'మీ రెవరు?' అన్నాను తడబడుతున్న గొంతుకతో 'నేనా! నేనే మాణిక్యాన్ని!' అన్నాడతడు మరేమీ మాట్లాడడానికి తోచక నా జోబీలోవున్న ఫోటోను చూపించి 'ఈ ఫోటో ఎవరిది?' అన్నాను అతడు అమాంతంగా నా ముందుకు దూకి ఆ ఫోటోను పెరుక్కొని 'ఈ ఫోటో నీచేతి కెలా వచ్చిందిరా ఇడియట్? ఇది నా భార్యఫోటో' అని గర్జించాడు

నేను శిలావిగ్రహంవలె ఆలా నే కూర్చుండిపోయాను ఆ పెద్దమనిషి ఒక్క అరగంటసేపు నాపై ధాంధూములు చేసి వెళ్లిపోయాడు

*  *  *  *

గతిమాలిన నా ఈ ప్రణయగాథను గురించి తలంచుకొన్నప్పుడల్లా నా ప్రవర్తనకు నాకే సిగ్గు కల్గుతూవుంటుంది ★

---

## రైల్లో గలాటా!

(16-వ పేజీ తరువాయి)

'అయితే దానిమీదే కూర్చోవాల్సొంటుంది!' కొంచెం ఘాటుగా అంది

'వీల్లేదు!'

నేనూ ఒక పల్లెటూరిరైతునైతే చుట్టూ వున్న ప్రజానీకం నన్ను నాల్గు తిట్టి ఎలాగైనా ఆమెకు జాగా ఇప్పిద్దురు కానీ దిట్టంగా స్టూడెంట్సుకుండే లక్షణాలు అవుపిస్తూంటే!

'వీల్లేకపోతే రుమాలు తియ్యండి' పెళుసుగా—

'తియ్యను!' డిటో

'గార్డుతో రిపోర్టు చేయాల్సొంటుంది!' అని దర్జాగా నొక్కి నొక్కి అంది

'చేసుకోవచ్చు!' నే నేనా ఏమిటి చేతకాని దద్దమ్మని? ఆమెపాటి చేవ నాకు లేదనుకుంది గిరుక తిరిగి చరుక నడుచు కెళ్లింది ప్రయాణీకులంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు

'పోనిద్దురు బాబూ! ఆమెతో లేనిపోని తగువెందుకు?' అన్నాడొక పెద్దమనిషి

'అదికాదండీ! ఆమె అంత డాబు చేస్తుంటే నే నేనా చేయలేను? సింపుల్టన్!' అన్నాను

వాళ్లంతా చిన్న చిరునవ్వుతో మౌనం వహించారు

గార్డుని వెనకేసుకొచ్చింది, కుసుమ కోమలి 'ఈయనే' అని నన్ను వ్రేలెట్టి చూపింది

'ఫస్టువార్నింగ్! వేలెట్టి అలా ఎప్పుడూ చూపెట్టకండి!' అన్నాను చిరాగ్గా—

'సార్! ఈ రుమాలు తియ్యండి!'

'ఎక్స్యూస్‌మీ!'

'తీసితీరాలి!'

'వీల్లేదు!'

'మీ టికెట్?'

'హియర్ ఇటీస్!' అని చూపించాను.

'సరే! యింతకీ ఆ రుమాలు మీదేనా?'

'అదిగది! అలా దార్లోకి రండి! దట్స్ నాట్ మైన్!' అన్నాను

'మీది కానప్పుడు రుమాలు తీయడానికి మీ కేమొచ్చింది?'

'నాది కాదు కాబట్టే ఆ రుమాలుమీద నాకు అధికారం లేదు!' అన్నాను దర్జాగా

'అయితే ఇంతకీ ఆ కర్చీఫ్ ఎవరిది?' అందామె నలుగురివైపూ చూస్తూ ఎవడిదైతేనేం? లాల్ కన్నయ్యగాడిది!!

గార్డు స్వయంగా—'అయ్యా! ఈ కర్చీఫ్ ఎవరిదోకాని ఇక్కణ్ణుంచి తీసి పారేస్తున్నాను' అన్నాడు

'ఆగండిసార్!' అంటూ ఒకాయన కంపార్టుమెంటులో దూరి గార్డుతో-'సారీ సార్! అది నాది! కాఫీ త్రాగడానికెళ్దామని, నా సీటెవరూ ఆక్రమించకుండా అదక్కడ పడేశాను!' అన్నాడు రుమాలు తీసేసి కూర్చుంటూ!!

ధూమశకటం కదిలింది! ★

★ పరిశీలన ★

కుష్ఠం

బొల్లి

"అమృత ఫార్మశీ" మందులు

వేలాదిరోగులు వాడుటకుగల ముఖ్యకారణాలు

- స్వంత లేబరేటరీలో శాస్త్రీయముగామందులు తయారై సత్వర గుణమిచ్చుట
- మందులన్నియు కేవలము వనమూలికల సారాంశమే అగుటవలన తినుటకు హితవుగా రుచికరముగానుండుట
- పేదసాదలకు అందుబాటులో నుండులాగున స్వల్పధరలకే మందులందజేయుట

అమృత ఫార్మశీ,

హెడ్డాఫీసు చర్మరోగ చికిత్సాలయము బ్రాంచి:

మారుటేరు ★ రాజమండ్రి

పశ్చిమ గోదావరి జిల్లా గోదావరిస్టేషనుకు ఎదురుగా